క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల విరాళం



నర్వ: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2001–02లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలకు విరాళం అందించారు. ఈ మేరకు.. పాఠశాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులు రూ. 40వేల విలువల గల మైక్ సెట్‌ను జీహెచ్‌ఎం రామకృష్ణకు అందించారు. అనంతరం మాట్లాడుతూ.. భవిష్యత్‌లో విద్యార్థులకు సైన్స్ పరికరాలతోపాటు విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తామన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అయ్యన్న, చంద్రవదన్, విజయసింహారెడ్డి, శ్రీనివాసులుగౌడ్, దివాకర్, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, ఆంజనేయులు, కృష్ణమ్మ, స్వాతి పాల్గొన్నారు.

మీసేవా కేంద్రం ప్రారంభం



మద్దూరు: మండల కేంద్రంలో నూతన మీసేవా కేంద్రాన్ని తహసీల్దార్ మహేష్‌గౌడ్ గురువారం ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన సేవలను త్వరితగతిన అందించడానికే ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ప్రజల నుంచి ఎలాంటి అదనపు రుసుము తీసుకోకుండా పనిచేయాలని నిర్వాహకుడు గంగాధర్‌కు సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రమేష్‌గౌడ్, సాయిలు, భరత్, రాఘవేందర్ పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా ఈశ్వర్‌రెడ్డి

మాగనూర్: మండల ప్రత్యేక అధికారిగా ఈశ్వర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్యామలమ్మ, ఇన్‌చార్జి ఎంపీఓ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



మక్తల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా ఉన్నప్పుడే జన్మసార్థకమవుతుందని ఆలయ అర్చకుడు సిద్ధరామయ్య స్వామి అన్నారు. గురువారం పట్టణంలోని ఉమహేశ్వర ఆలయంలో 11వ వార్షికోత్సవం సందర్భంగా లక్ష బిల్వార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు సిద్ధ రామయ్యస్వామి ఆధ్వర్యంలో మహిళలు పాల్గొని పంచామృతాభిషేకం, ఆకుల పూజా తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సిద్ధరామయ్యస్వామి మాట్లాడుతూ.. భక్తి మార్గంలో ఉన్నప్పుడే ప్రతి ఒక్కరికి జన్మ సార్థకమవుతుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, ఆంజనేయులు, శ్రీనివాసులు, నాగరాజు, అంజయ్య, లనంతకుమార్, సూర్య, పాపిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు..

మక్తల్: అసలు విషయాలు తెలుసుకోకుండా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ రాష్ట్ర నాయకుడు భాస్కర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అరాచకాలపై ముందుగా స్పందించిన నేత రాహుల్‌గాంధీ అన్న విషయం తెలుసుకోవాలని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, యజ్ఞేశ్వర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్‌కుమార్, రవికుమార్, రవి, రాజేందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి దాతకు సత్కారం

ఆత్మకూర్: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఐదేళ్లుగా విద్యార్థులకు మినరల్ వాటర్ అందిస్తున్న దాత అనిల్‌కుమార్‌గౌడ్‌ను అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఐదేళ్లుగా పాఠశాలలోని 500 మంది విద్యార్థినులకు ప్రతినిత్యం తన సొంత డబ్బులతో మినరల్‌వాటర్ అందించడం అభినందనీయమని అధ్యాపకులు కొనియాడారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం కొండాపురం బాలరాజు, పాఠశాల చైర్మన్ మంజుల, ఉపాధ్యాయులు అనిల్‌గౌడ్‌ను అభినందించారు.





కోస్గి వివేకానంద చౌరస్తాలో..



మద్దూరులో..



నర్వలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు



విఠలపూర్ ఉన్నత పాఠశాలలో ..

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- ఘనంగా 78వ స్వాతంత్య్ర దినోత్సవం
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ, వ్యవసాయ, కళాశాల, కులసంఘ భవనాలు, వివిధ పార్టీల కార్యాలయాలు తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. ఈ మేరకు.. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ దేవరి మల్లప్ప,మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్, ఎంపీడీఓ రమేష్, ఏపీఓ, వైస్ చైర్మన్ అఖిల, కొండయ్య, చంద్రకాంత్‌గౌడ్, నీలప్ప, డాక్టర్ శ్రీరాం, ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డి, వెంకట్‌రాములు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు పేట పట్టణం, మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్స్, జీపీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు జాతీయపతాకం ఎగురవేశారు. పట్టణ పురవీధుల గుండా విద్యార్థులు జాతీయ నాయకుల వేశాధారణలో ప్రభాత్‌ఫేరీ నిర్వహించారు. మున్సిపాలిటీ నుంచి నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసపోటీల విజేతలకు బహుమతులు అందించారు. పిరమిడ్ ఆకారంలో విద్యార్థులు కూర్చొని ఎగురవేశారు. పోలీసుల పాత్రను పోషిస్తూ ఏబీవీపీ నాయకులు సెంటర్‌చౌక్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరించి స్వచ్ఛందంగా సేవలను అందించారు.

కోస్గి: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఊరూరా జాతీయ జెండావిష్కరణ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా అన్నీ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీధర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ బీపీ రమణ, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ కోడిగంటి అన్నపూర్ణ, ప్రభుత్వాస్పత్రిలో వైద్యుడు అనుదీప్‌తోపాటు ఆయా కార్యాలయాల ఉన్నత అధికారులు జెండా ఎగురవేశారు. స్థానిక శివాజీచౌరస్తాలో పలు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు జాతీయ జెండాలతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మద్దూరు: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ఉదయం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో త్రివర్ణ పతకాన్ని ఎస్‌ఐ రాంలాల్ ఎగురవేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీఓ రామన్న, ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీఓ రామన్న, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మహేష్‌గౌడ్, పీఏసీఎస్ కార్యాలయం చైర్మన్ నర్సింహ జెండాను ఎగురవేశారు. అలాగే కొత్తపల్లిలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అనిల్‌కుమార్ జెండావిష్కరణ చేశారు.

ఊట్కూర్: మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్, ఎమ్మార్సీ కార్యాలయం, గ్రామ పంచాయతీ, ఎంపీడీఓ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవి, వ్యవసాయ శాఖ కార్యాలయం ఏఓ గణేశ్‌రెడ్డి తదితరులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎల్కోటి జనార్ధన్‌రెడ్డి, టప్ప శంక్రప్ప, యజ్ఞేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

మరికల్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జమీల్, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి కృష్ణ, సీఐ కార్యాలయంలో సీఐ రాజేందర్ రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ మురళి, పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి నరేందర్‌లతో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మండల విద్యార్థులకు సీఐ రాజేందర్‌రెడ్డి, ఎస్‌ఐ మురళి గురువారం విద్యార్థులకు ప్రోత్సాహకర బహుమతులను అందజేశారు. అలాగే గ్రామపంచాయతీ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద అధికారులు విద్యార్థులకు పెన్నులు, నోట్‌పుస్తకాలను అందజేశారు.

రిటైర్డ్ ఆర్మీ జవాన్లకు సన్మానం..

బారతదేశ సరిహద్దు వద్ద విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన ఆర్మీ జవాన్లను గురువారం రాష్ట్ర ఓబీసీ మోర్చా పిలుపు మేరకు మండల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టి మహేష్, శ్రీరాం, భాస్కర్ రెడ్డి, వేణు, సురేందర్‌గౌడ్, రమేష్, వెంకటేష్, చెన్నయ్య, నిఖిల్, మహేష్, వెంకట్ పాల్గొన్నారు.

కృష్ణా: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు జాతీయజెండాలను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎంపీడీఓ జానయ్య, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ దయాకర్‌రెడ్డి జెండావిష్కరణ చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని వృథా ఆశ్రమంలో గురువారం నిర్వహించిన జెండావిష్కరణ కార్యక్రమానికి నేరడగం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగా మహాస్వామి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. స్వాతంత్య్ర దినోత్సవంలో వృధులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

మాగనూర్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి ఈశ్వర్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ హరీష్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐ మన్నన్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ వెంకట్‌రెడ్డి, కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పాఠశాలలో హెచ్‌ఎం మురళీధర్‌రెడ్డి, కేజీబీవీలో ఎస్‌ఓ రాధిక జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.

నర్వ: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. గురువారం మండల పరిషత్ వద్ద ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మల్లారెడ్డి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ కురుమయ్య, పీఏసీఎస్ వద్ద చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద ఏపీఎం చంద్రశేఖర్, పీహెచ్‌సీ వద్ద వైద్యురాలు డా. కృష్ణప్రియ, సబ్‌స్టేషన్ వద్ద ఏఈ రాజేందర్‌గౌడ్, బీజేపీ కార్యాలయం వద్ద రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి జెండాలను ఎగురవేశారు. ఆయా గ్రామాల్లో పంచాయతీల వద్ద ప్రత్యేక అధికారులు, పాఠశాలల వద్ద హెచ్‌ఎంలు జెండావిష్కరణ చేశారు.

నారాయణపేట: దామరగిద్ద మండలంలోని వివిధ కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జయరాములు, ఎంపీడీఓ కార్యాలయం వద్ద జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి జాతీయ పతకాలను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్, ప్రాథమిక సహకార సంఘం, ఆరోగ్య కేంద్రం వద్ద ఆయా శాఖల అధికారులు పతకావిష్కరణ చేపట్టారు. వింధ్యాడో అధ్యక్షుడు ఈదప్ప, నర్సప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధన్వాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సాయి ప్రకాష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సింధుజా జాతీయ జెండా ఆవిష్కరించారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



మీర్జాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



కొత్తపల్లిలో..



పేట చౌక్‌సెంటర్‌లో పిరమిడ్ ఆకారంలో విద్యార్థులు



మక్తల్ లయన్స్ క్లబ్ కార్యాలయం వద్ద



మరికల్‌లో ఎంపీడీఓ కార్యాలయం వద్ద



కృష్ణాలో వృద్ధుల గృహం వద్ద..



నారాయణపేట మున్సిపాలిటీలో ..



మరికల్‌లో..



కృష్ణాలో..



ఊట్కూర్..



ధన్వాడలో..

చిట్టెం నర్సిరెడ్డికి ఘన నివాళి



ధన్వాడలో ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే చిట్టెం తదితరులు

ధన్వాడ: దివంగత మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి వర్ధంతి సందర్భంగా మండల బీఆర్‌ఎస్ నాయకులు ఘన నివాళులర్పించారు. గురువారం మండల కేంద్రంలో దివంగత చిట్టెం నర్సిరెడ్డి, చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డిల సమాధులపై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి, బీజేపీ ఎంపీ డీకే అరుణ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శివకుమార్‌రెడ్డి పుష్పగుచ్ఛాలు పెట్టి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కృష్ణా: దివంగత మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని బీఆర్‌ఎస్ యువజన నాయకుడు శివరాజ్ పాటిల్, మాజీ సర్పంచ్ శివప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజప్పగౌడలు అన్నారు. గురువారం మండలంలోని ఆయన వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు గిర్ని శివప్ప, శంకరప్ప, వెంకన్నగౌడ, మోనేష్, నారాయణ, ఖాదర్ తదితరులున్నారు.

ఆత్మకూర్: మక్తల్ దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి 19వ వర్ధంతిని పురస్కరించుకొని బీఆర్‌ఎస్ మండల నాయకులు ఘన నివాళులర్పించారు. గురువారం దివంగత చిట్టెం నర్సిరెడ్డి, చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి సమాధులపై పుష్పగుచ్ఛాలు ఉంచారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవి యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ వైస్‌చైర్మన్ నాగభూషణ్‌గౌడ్, కౌన్సిలర్లు మండ్ల రామకృష్ణ, చెన్నయ్య, పోషన్న, తబస్సుంమోసిన్, మాజీ సర్పంచ్‌లు అంజి, కోఆప్షన్ రియాజ్‌అలీ, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, షంశీర్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాలో..



ఆత్మకూర్‌లో..

నేడు అమరచింత బంద్

అమరచింత: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ శుక్రవారం అమరచింత బంద్‌కు పిలుపునిచ్చినట్లు హిందూ ఐక్యవేదిక నాయకులు తెలిపారు. పట్టణంలోని రాజకీయ నాయకులు, వ్యాపారులు, వీధి వ్యాపారులు, పాఠశాలల యాజమాన్యులు తమకు సహకరించి బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలుగా ఉన్న హిందువులపై జరుగుతున్న దాడులను మానవతా వాదులందరూ వ్యతిరేకించి బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేర్వరాజు, క్యామభాస్కర్, విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా



గండేడ్: ఓ లారీ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన మండలపరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా.. మహారాష్ట్ర నుంచి కోళ్ల దాణా లోడుతో లారీ చెన్నైకి బయలుదేరింది. బుధవారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో గొల్లగడ్డ గేటు దాటిన తర్వాత చిన్న వాగు బ్రిడ్జి దాటాక డ్రైవర్ ఆకాశ్ నిద్రమత్తులోకి జారుకున్నాడు. దీంతో లారీ ఎడమ వైపు నుంచి రోడ్డు దాటుకుని పూర్తిగా కుడివైపునకు వచ్చింది. రోడ్డు పక్కన పోసిన మట్టి వల్ల కిందికి జారిపోయి కొద్దిలోని వరిచేనులో పడింది. తేరుకున్న డ్రైవర్, క్లీనర్‌లు మెల్లగా లారీ క్యాబిన్ నుంచి బయటకు వచ్చారు. కాగా వారికి ఎలాంటి గాయాలు కాలేదు. నిద్ర పోవడం వల్లే ప్రమాదం జరిగిందని డ్రైవర్ తెలిపారు. ఆకాశ్ తెలిపాడు.

అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి



మాట్లాడుతున్న బీకేఎస్ నాయకులు

నారాయణపేట: బ్యాంకులో పంట రుణం తీసుకున్న ప్రతి రైతుకు పంట రుణమాఫీ వర్తింపజేయాలని బీకేఎస్ జోనల్ కార్యదర్శి వెంకోబ, ఉపాధ్యక్షుడు బాల్‌చందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం దామరగిద్ద మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీకేఎస్ మండల కమిటీ సమావేశంలో రైతు రుణమాఫీ విషయమై మాట్లాడారు. రేషన్ కార్డు నిబంధన విధించడంతో ఎంతో మంది చిన్నకుంటుంబాలు మాఫీ వర్తించక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. అంతకు ముందు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రైతులు తహసీల్దార్‌తో మాట్లాడారు. అధికారుల తప్పిదాలతో ఉడ్మల్‌గిద్దకు చెందిన రైతు వెంకట్రాం రెడ్డికి చెందిన పట్టాభూమిని దేవాదాయ భూమిగా మార్చారని, తిరిగి రైతుకు తన భూమి సమస్య తీర్పమంటే కార్యాలయం చుట్టు తిప్పుతున్నారని వాపోయారు. కార్యక్రమంలో బీకేఎస్ నాయకులు మొగులప్ప, శరణయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సత్కారం

ఆత్మకూర్: ఆత్మకూర్‌లోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బీఏ విద్యను అభ్యశించిన విద్యార్థినీ డీ మంజుల ఎంఏ ఇంగ్లీష్ అర్థశాస్త్రంలో సీపీజీఈటీ ప్రవేశ పరీక్షల్లో రాష్ట్రవ్యాప్తంగా 53 వ ర్యాంకును సాధించి సత్తాను చాటింది. ప్రభుత్వ కళాశాల నుండి విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబర్చడంతో ప్రిన్సిపల్ డాక్టర్ గోపాల్, అధ్యాపకులు చక్రపాణిరెడ్డి, షకీల్ అహ్మద్, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, అంజలన్న, గిరీధర్, సురేష్, విద్యార్థులు అభినందించారు.

గుంతలమయంగా బీటీరోడ్డు



మాగనూర్: మారుమూల ప్రాంతాలకు కూడా సరైన రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నామని పాలకులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. మండల పరిధిలోని వడ్వాట్‌గేట్ నుంచి మందిపల్లి వరకు దాదాపుగా 12కిలో మీటర్లు బీటీరోడ్డు గుంతల మయంగా మారింది. దీంతో రాకపోకలకు వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో గుంతలో వర్షపునీరు నిలుస్తుండటంతో గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.